APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 03-04-2025 | సంపుటి : 15 | సంచిక : 247 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్ 2లో



ఎల్ఆర్ఎస్ గడువు పెంపు 2లో



## రేవంత్‌రెడ్డి రియల్ మాఫియా!

- బీఆర్ఎస్ శ్రేణుల ఆరోపణ
- కేంద్రమంత్రికి ఫిర్యాదు
- హెచ్‌సీయూ భూములు కాపాడాలని విజ్ఞప్తి
- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ దాసోజు

**హైదరాబాద్ - నీలగిరివార్త :**

తెలంగాణలో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, నియంతృత్వ పాలనతో రియల్ ఎస్టేట్ మాఫియాను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంకుశ వైఖరిపై బిఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి, రాష్ట్ర ప్రభుత్వ అరాచక పాలన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విధ్వంసం, పర్యావరణ నాశనంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంతృత్వ ధోరణితో రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని మసకబారుస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు.

**విద్యా రంగంపై రేవంత్ రెడ్డి దాడి**

తెలంగాణలో విద్యా సంస్కరణలను నిరోధిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును సర్వనాశనం చేసేలా ముఖ్యమంత్రి చర్యలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల విలువైన భూమిని అక్రమంగా కబ్జా చేసి, దానిని రియల్

మిగతా 2వ పేజీలో...

# ఏం చేసినా ఎదురుగాలే!

- రాజకీయాలలో రాణించి అధికారంలో తడబాటు
- ప్రభుత్వ నిర్వహణతో రేవంత్ రెడ్డి సీఎంగా ఎదురు దెబ్బలు
- అధః పాతాళానికి పడిపోయిన ఒక వ్యక్తి ముఖ్యమంత్రి స్థాయి
- ఆయన తీసుకునే వివాదాస్పద నిర్ణయాలే ఇందుకు కారణం
- రేవంత్ నిర్ణయాల పట్ల ప్రజలు, రైతులు, విద్యార్థుల్లో వ్యతిరేకత
- సినీ పరిశ్రమ, ప్రతిపక్షాల్లోనూ ముఖ్యమంత్రి పాలనపై అసంతృప్తి
- హైడ్రా ఏర్పాటు సొంత ఇలాఖాలో ఫార్మా కంపెనీలకు భూసేకరణ
- తాజాగా గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముల వేలం వంటి నిర్ణయాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



రాజకీయాలలో అధః పాతాళానికి పడిపోయిన ఓ వ్యక్తి ముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలడా?అదీ పార్టీలో సీనియర్లు అందరూ తీవ్రంగా వ్యతిరేకిస-్తున్నప్పుడు ఎదగవచ్చని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి నిరూపించి చూపారు. టీడీపీలో నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడే పార్టీలో సీనియర్లు ఆయనని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత పీసీసీ అధ్యక్ష పదవి చేపడుతున్నప్పుడు, ముఖ్యమంత్రి పదవి చేపడుతున్నప్పుడు అందరూ ఆయనని తీవ్రంగా వ్యతిరేకించారు. కానీ ఎవరూ రేవంత్ రెడ్డిని నిలువరించలేకపోయారు. తనను వ్యతిరేకిస్తున్న ఆ సీనియర్లనే వెంటబెట్టుకొని తెలంగాణలో అత్యంత శక్తివంతమైన బీఆర్ఎస్ పార్టీని, దేశ రాజకీయాలను శాసించాలనుకొంటున్న కేసీఆర్‌ని ఎన్నికలలో ఓడగొట్టడం సాధారణమైన విషయం కాదు. తనను వ్యతిరేకిస్తున్న ఆ సీనియర్లందరినీ కట్టడి చేసి వారి చేతనేగౌరవనీయ-ముఖ్యమంత్రిగారు అనిపించుకోవడం కూడామామూలు విషయం కాదు. కనుక సిఎం రేవంత్ రెడ్డి రాజకీయాలకు తిరుగులేదని చెప్పొచ్చు. రాజకీయాలలో ఇంతగా రాణించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎదురు దెబ్బలు తింటుండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆయన తీసుకునే వివాదాస్పద

మిగతా 2వ పేజీలో...



## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

- నేటికి వాయిదా వేసిన హైకోర్టు
- ఎక్కడా చెట్లను నరకవద్దని ఆదేశాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. ఈ భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు. ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు. ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం..

మిగతా 2వ పేజీలో...

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

- మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి
- గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు
- మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు
- జంతరమంతర్ బిసి ధర్నాలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన

మిగతా 2వ పేజీలో...

## లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

- చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు
- లేకుంటే పార్లమెంట్ స్థలం కూడా వక్ఫ్‌దే అంటారు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవ-రణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్

మిగతా 2వ పేజీలో...

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

- రజతోత్సవాలపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు
- మెదక్, నిజామాబాద్ నేతలకు కెసిఆర్ సూచన



**గజ్వేల్- నీలగిరివార్త :**

భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా నియోజక వర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. సభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖ-రరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు-చూసుకోవాలని నేతలకు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ

మిగతా 2వ పేజీలో...

## గతం మరువద్దు!

- గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచాం
- ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు
- తెలంగాణ స్పీకర్‌తీరుపై దేశీయ న్యాయస్థానం అసహనం
- ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే చూస్తూ ఉండాలా?
- నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే ఎలా
- తదుపరి విచారణ గురువారానికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు
- సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరం

**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :**



తెలంగాణలో పార్టీమారినఎమ్మెల్యేల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో స్పీకర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, కోర్టులు స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని వాదించారు. దీనికి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే కోర్టులు చూస్తూ ఉండాలా? గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో

మిగతా 2వ పేజీలో...

## మంత్రివర్గ విస్తరణకు 'రాహు'కాలం!

- కొత్త మంత్రులు ఉత్త మాటలేనా?
- మంత్రివర్గ కూర్పుపై అనుకోని ట్విస్ట్
- రాహుల్ తీరుతో అంచనాలు తారుమారు
- ముహూర్తం ఖరారైనా ఊహించని మార్పులు
- మళ్లీ వాయిదా పడే అవకాశం

**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :**



తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైన వేళ అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి ఈ నెల 3న (రేపు) గురువారం మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని అంతా భావించారు. పార్టీలోని ముఖ్య నేతలు సైతం జాబితా సిద్ధమైందని చర్చించుకున్నారు. తొలుత నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే, చివరి నిమిషంలో ఢిల్లీ స్థాయిలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రివర్గ విస్తరణలో కొందరి పేర్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో పార్టీ నాయకులు కొత్త జాబితాను సిద్ధం చేసే పనిలో పడ్డారు. మరో ఇద్దరు నేతల పేర్లు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. గత నెలలో ఢిల్లీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కేబినెట్‌లో ఖాళీగా ఉన్న ఆరు స్థానాల్లో మొదట నలుగురిని భర్తీ చేయాలని నిర్ణయించారు. సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఉగాది సందర్భంగా గవర్నర్‌తో భేటీ అయిన సమయంలోనూ సీఎం రేవంత్ మంత్రివర్గ విస్తరణ గురించి చెప్పినట్లు సమాచారం. కానీ, ఇప్పుడు విస్తరణ సమయం దగ్గర పడుతుండగా ఢిల్లీ కేంద్రంగా అనూహ్యమైన ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. మంత్రి వర్గంలో ఎవరికి చోటు దక్కనుందనే విషయంపై రాహుల్ గాంధీ

మిగతా 2వ పేజీలో...

# ఎల్ఆర్ఎస్ గడువు పెంపు



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం ఆదేశించింది. ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ పక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధి కారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు- ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రోసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**సమయాన్ని పొడిగించిన యాజమాన్యం**

**హైదరాబాద్- నీలగిరివార్త:** హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

## వన్య ప్రాణుల ఘోష వినపడటం లేదా..?

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్- నీలగిరివార్త :** ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుంటున్నారని.. దీని ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.



## సర్వాయి పాపన్న ధీరత్వానికి ప్రతీక : కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త:** తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కేటీఆర్ నివాళులర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిది అని కొనియాడారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని చాటడానికి ప్రతి ఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ పోరాటయోధుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని పేర్కొన్నారు. జోహార్ సర్వాయి పాపన్న! అని కేటీఆర్ నినదించారు.

## ముగిసిన పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్- నీలగిరివార్త : విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి

- పెట్టుబడులతో ముందుకు వస్తే అభివృద్ధి సాధ్యం
- నూతన ఆవిష్కరణలకు ఏపి హబ్ కావాలి
- పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలతో భేటీలో చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నా రని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ సాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని..ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ-ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

# రేవంత్‌రెడ్డి రియల్ మాఫియా!

**మొదటిపేజీ తరువాయి..**

ఎస్టేట్ వ్యాపారుల చేతికి అప్పగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇది ఒక విద్యా సంస్థపై జరిగిన అన్యాయమే కాకుండా, దేశ భవిష్యత్తుకు తూట్లు పొడిచే ప్రయత్నమని పేర్కొన్నారు. ఈ భూమిని రక్షించేందుకు యూనివర్సిటీ యాజమాన్యం గతంలో సుదీర్ఘ న్యాయ పోరాటం చేసినప్పటికీ, ప్రభుత్వం తాజాగా ఈ భూములను కబ్జా చేయడానికి మరో కుట్ర మొదలుపెట్టిందని వివరించారు.

**సుప్రీంకోర్టు తీర్పు తుంగలోకి**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు సంబంధించి, గతంలో సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ, ఆ భూములను తాకట్టు పెట్టి రూ. 20 వేల కోట్ల రుణాన్ని తీసుకోవడం పూర్తిగా అనైతికమని, ఇది విద్యా వ్యవస్థను ధ్వంసం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలో భాగమని దాసోజు శ్రావణ్ అన్నారు.

**పర్యావరణం నాశనం**

ఈ భూముల విషయంలో రాజకీయ స్వార్థంతో ప్రభుత్వం వ్యవహరిస్తూ, ప్రాంతంలోని పర్యావరణాన్ని సైతం పూర్తిగా నాశనం చేస్తోంది. ఈ ప్రదేశంలో సహజసిద్ధంగా నివసించే భారత జాతీయ పక్షి నెమళ్ళు, ఇతర వన్యప్రాణులు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. ఒక జింకను వేటాడినందుకు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఐదేళ్ల జైలు శిక్ష అనుభవిస్తే, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విధ్వంసంతో వందలాది నెమళ్ళను, జింకలను హతమారుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎలాంటి శిక్ష పడాలి? అని ప్రశ్నించారు. పరిసరాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, ప్రత్యర్థి శత్రుదేశంపై దాడి చేసినట్లుగా యూనివర్సిటీ భూములపై దాడి చేస్తోందని ఆరోపించారు. నెమళ్ళ కిలకిలరావాలు ఇప్పుడు ప్రభుత్వం వినిపించుకోవాలని, ఈ విధ్వంసాన్ని తక్షణమే అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారిన సీఎం**

రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ఎన్నికైన ముఖ్యమంత్రి, ఇప్పుడు రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా మారి వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తోంది. విద్యార్థులకు, పేదలకు సంబంధించిన భూములను అక్రమంగా హస్తగతం చేయడం, వాటిని వ్యాపార లావాదేవీలకు మార్చడం తీవ్రంగా ఖండించదగిన చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలను కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పట్టించుకోవాలని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థపై జరుగుతున్న దాడిని అరికట్టాలని కోరారు. "రేవంత్ రెడ్డి రాజ్యంలో నోరులేని మృగాలు, పేదలు బ్రతకలేరా? అని ప్రశ్నిస్తూ, బిఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దీక్షగా పోరాటం చేస్తుందని దాసోజు శ్రావణ్ స్పష్టం చేశారు.

**కేంద్ర విద్యా మంత్రితో భేటీ**

ఈ సమస్యకు పరిష్కారం కోసం కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని కలిసినట్లు దాసోజు శ్రావణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా యూనివర్సిటీ భూములను కబ్జా చేయకుండా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ విషయాన్ని పూర్తి సాయిలో పరిశీలిస్తామని, విద్యా సంస్థలకు సంబంధించిన భూములను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీ హెచ్చరిక**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రియల్ ఎస్టేట్ మాఫియాకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. విద్యార్థుల హక్కులను రక్షించేందుకు, పర్యావరణాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది. ఈ అక్రమ వ్యవహారాలను అరికట్టకపోతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ దురాక్రమణలపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించడానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని దాసోజు శ్రావణ్ హెచ్చరించారు.

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

**మొదటిపేజీ తరువాయి..**

కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు- 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# లోక్‌సభలో వక్ఫ్‌చట్ట చట్టసవరణ బిల్లు

**మొదటిపేజీ తరువాయి..**

ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు- ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు- ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దొవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ- నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.

## ఏం చేసినా ఎదురుగాలే!

**మొదటిపేజీ తరువాయి..**

నిర్ణయాలే ఇందుకు కారణమవుతున్నాయి. ఇందుకు ఉదాహరణలుగా హైడ్రా ఏర్పాటు చేసి ఇళ్ళు కూల్చివేయిస్తుండటం, కొడంగల్ సొంత నియోజకవర్గంలో ఫార్మా కంపెనీల కోసం భూసేకరణకు పూనుకోవడం, అల్లు అర్జున్ అర్జున్-సినీ పరిశ్రమ విషయంలో చాలా కటువుగా వ్యవహరించడం, తాజాగా గచ్చిబౌలిలో 400 ఎకరాల భూముల వేలం వంటివి కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయాల పట్ల సామాన్య ప్రజలు, రైతులు, విద్యార్థులు, సినీ పరిశ్రమలోవారు, ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గచ్చిబౌలిలో 400 ఎకరాలలో విస్తరించి ఉన్న పచ్చటి చెట్లను నరికించేసి, ఆ భూములను వేలంవేసి ఆదాయం సమకూర్చుకోవాలనే సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో, బయట నిరసనలు తెలియజేస్తోంది. హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా ఆందోళనలు చేస్తున్నారు. ప్రకాష్ రాజ్, రేణూ దేశాయ్ వంటి ప్రముఖులు రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల అభ్యంతరం తెలిపారు. తెలంగాణ బీజేపి నేతలు మరో అడుగు ముందుకు వేసి ఢిల్లీ వెళ్ళి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చి దీనిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి విద్యార్థులను రెచ్చగొడుతూ నీచ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ మంత్రులు వాదిస్తున్నారు. అధికార, ప్రతిపక్షాల ఈ రాజకీయాల ను పక్కన పెట్టి ఇవన్నీ చూస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓ వివాదం నుంచి మరో వివాదం వైపు ప్రయాణిస్తున్నట్లు అర్ధమవుతుంది. రాజకీయాలలో ఇంతగా రాణించిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు చిక్కుల్లో పడుతున్నారు?అని అనిపించక మానదు. ఇందుకు అనేక అనివార్య సమస్యలు, ఒత్తిళ్ళు కారణాలుగా కనిపిస్తున్నాయి. కానీ వాటిని చూపి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి ఆలోచనలు చేస్తుంటే ఇంకా అనేక కొత్త సమస్యలు సృష్టించుకున్నట్లవుతుంది..



## తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలి

- కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధం
- లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ కేంద్ర కమిటీ

**రాయపూర్- నీలగిరివార్త :** తక్షణం కాల్పుల విరమణ ప్రకటించాలని,కేంద్రంతో శాంతి చర్చలకు మేం సిద్ధంగా ఉన్నామని, మావోయిస్ట్ కేంద్ర కమిటీ లేఖ విడుదల చేసింది. దీనిని బట్టి చూస్తే ఇటీవలి వరుస ఎదురుదెబ్బలతో డీలాపడ్డ మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయి స్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ- అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని ఆ లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## సెంట్రల్ వర్సిటీ భూములపై విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని..ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు. ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ- ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు. ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## నియోజకవర్గానికి లక్షమంది తరలింపు

**మొదటిపేజీ తరువాయి..**

అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరీ సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గతం మరువద్దు!

**మొదటిపేజీ తరువాయి..**

చేరడంపై బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని వారు కోరారు. అయితే ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పిటిషనర్లు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా ముకుల్ రోహత్గీ మాట్లాడుతూ స్పీకర్‌కు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు కల్పించిందని, ఆయన నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని వాదించారు. హైకోర్టు సింగిల్ బెంచ్ స్పీకర్‌కు గడువు విధించడం సరికాదని, డివిజన్ బెంచ్ తీర్పు సరైనదని ఆయన అన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ వాదనలపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. హైకోర్టు జోక్యం చేసుకోవద్దా?అని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులు గా న్యాయస్థానాలు వ్యవహరిస్తాయని, ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంటే సుప్రీంకోర్టు కూడా చేతులు కట్టుకుని చూస్తుండాలా అని నిలదీశారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించిన జస్టిస్ గవాయ్ గతంలో కోర్టు ధిక్కరణ కేసులో స్పీకర్‌ను కోర్టుకు పిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? అని ఆయన ప్రశ్నించారు. అయితే ఆ ఘటన ప్రత్యేకమైనదని రోహత్గీ బదులిచ్చారు. సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉందని, ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించ లేరని ఆయన వాదించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారని, కనీసం ఆలోచించే అవకాశం కూడా ఇవ్వకుండా పిటిషన్లు దాఖలు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారని రోహత్గీ కోర్టుకు తెలిపారు. పిటిషనర్లు 2024 మార్చి 18న ఫిర్యాదు చేయగా, స్పీకర్ 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి తరపున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. కాగా, గత విచారణలోనూ సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఫిరాయింపులను నిరోధించేందుకే రాజ్యాంగం లోని పదో షెడ్యూల్ ఉందని, నిర్ణయం తీసుకోకపోతే ఆ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని వ్యాఖ్యానించింది. దీంతో ఈ కేసులో సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మంత్రివర్గ విస్తరణకు 'రాహు'కాలం!

**మొదటిపేజీ తరువాయి..**

ఆరా తీసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వడంపై ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడైన రాజగోపాల్ రెడ్డికి మళ్లీ మంత్రి పదవి ఇవ్వడం ఏమిటని నేతలను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీలో చేరిన సమయంలో వివేక్‌తో పాటు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని పార్టీ నేతలు ఆయనకు వివరించారు. దీనిపై పూర్తిగా ఆలోచించిన తర్వాత తుది నిర్ణయం తెలియజేస్తామని రాహుల్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. సీనియర్ నేత జానారెడ్డి పార్టీ అధిష్టానానికి రాసిన లేఖ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, ఆ జిల్లాలకు అవకాశం కల్పించాలని తన లేఖలో కోరారు. ఇదే సమయంలో వివిధ సామాజిక వర్గాల నేతలు తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఢిల్లీలో పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం

3-4-2025





# గ్రూప్ వన్ జనరల్ ర్యాంకుల్లో మెరిసిన నల్లగొండ తేజం

**జనరల్ మెరిట్ టాప్ లో నల్లగొండ ముద్దుబిడ్డలు**

**గ్రూప్ వన్ జనరల్ ర్యాంక్స్ లో సెకండ్ టాపర్ గా వెంకటరమణ**

**ఐఏఎస్ కావాలని ఆకాంక్షతోనే అవిరళ కృషి. -వెంకటరమణ**



బ్యూరో చీఫ్ నీలగిరివార్త

రాష్ట్రంలో 563 గ్రూప్ వన్ సర్వీస్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షల్లో మరోసారి నల్లగొండ జిల్లా వాసులు ప్రతిభ కనబరిచారు. జనరల్ మెరిట్ టాప్ లో నల్లగొండ ముద్దుబిడ్డలు నిలిచారు.

గ్రూప్ వన్ జనరల్ ర్యాంక్స్‌లో సెకండ్ టాపర్‌గా నల్లగొండకు చెందిన వెంకట రమణ నిలిచాడు.రాష్ట్రంలో జరిగే పోటీ పరీక్షలు నల్లగొండ అభ్యర్థులు ముందంజలో ఉంటారు. తాజాగా ప్రభుత్వం గ్రూపు -1 ప్రధాన పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మార్కులతో జనరల్ ర్యాంక్ జాబితాను టీజీపీఎస్సీ ప్రకటించింది. ఈ ఫలితాల్లో నల్లగొండకు చెందిన దాది వెంకట రమణ రెండో స్థానంలో నిలిచారు. నల్లగొండకు చెందిన దాది వెంకటరమణ 535.5 మార్కులతో రాష్ట్రంలో రెండో స్థానం సాధించారు. వెంకటరమణ గ్రూప్ వన్ ను మొదటి ప్రయత్నంలోనే సత్తా చాటాడు వెంకటరమణ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. తండ్రి శ్రీనివాసరావు నల్గొండలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ ఏఈగా, తల్లి రమాదేవి ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. మొదటి నుండి చదువులో చురుకుగా ఉండే వెంకటరమణ వరంగల్ నీట్ లో బీటెక్ సీఎస్సీ పూర్తి చేశాడు. ఓవైపు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూనే గత ఆరేళ్లుగా సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్నాడు. ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన జూనియర్ లెక్చరర్ సివిక్స్ పోస్టుకు, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికయ్యారు. గ్రూప్-2లో 378వ ర్యాంకు సాధించారు.

**ఐఏఎస్ కావాలని ఆకాంక్షతోనే అవిరళ కృషి. -వెంకటరమణ**

గత ఆరేళ్లుగా సివిల్ సర్వీసెస్ కు ప్రిపేర్ అవుతున్న వెంకటరమణ ఇంటి వద్దే ఉండి సన్నద్ధమవుతూ గ్రూప్-1 మొదటి ప్రయత్నంలోనే సత్తా చాటాడు. అమ్మానాన్నల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని వెంకటరమణ తెలిపారు. సమాజ సేవ చేయాలనే ఆకాంక్ష తన లక్ష్యసాధనకు దోహదపడిందని చెప్పారు.

# శ్రీ శ్రీ మాల్గడ్డ ముత్యాలమ్మ దేవాలయానికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**తులం బంగారం బహుకరించిన చిలువేరు నాగరాజు దంపతులు**

**చిలువేరు శంకర్ దంపతులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ పరిధిలో గల శ్రీశ్రీశ్రీ మాల్గడ్డ ముత్యాలమ్మ దేవాలయానికి పట్టణానికి చెందిన చిలువేరు నాగరాజు దంపతులు ఆయన సోదరుడు చిలువేరు శంకర్ దంపతులు బుధవారం తులం బంగారం మొక్కులను చెల్లించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. అంతరం వారు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధి కెక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సి యు విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు... మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి ఏప్రిల్ 2 నీలగిరి వార్త

నగరానికి అవసరమైన స్వచ్ఛమైన గాలిని అందించే హెచ్ సి యు భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి ప్రతి పౌరుడిపై ఉందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. యువత సోషల్ మీడియా ద్వారా ఈ ఉద్యమాన్ని బలపరచాలని ఆయన కోరారు గతంలో యూనివర్సిటీకి కేటాయించిన భూములను విక్రయించడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విమర్శించారు. ఏది ఏమైనప్పటికీ హెచ్ సి యు భూములు వదులుకునే ప్రసక్తే లేదని ఇప్పటికే నగర వ్యాప్తంగా కాలుష్యం అదనంగా పెరిగిందని దీనితో ప్రజలు చాలా రోగాల బారిన పడుతున్నారని కాలుష్య కోరల్లో నగరం ఉందని హెచ్ సి యు భూములు కోల్పోతే నగరవ్యాప్తంగా కాలుష్యం అధికమై భవిష్యత్ తరాలకు నష్టదాయకంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాజులరామారం కుత్బుల్లాపూర్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

**పట్టించుకోని జిహెచ్ఎంసి యదేచ్ఛగా నిర్మాణాలు...**



కూకట్ పల్లి ఏప్రిల్ 2 నీలగిరి వార్త

జిహెచ్ఎంసి పరిధిలోని గాజులరామారం కుత్బుల్లాపూర్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈ రెండిటి పరిధిలో 60. 100 గజాల్లోనే ఐదంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు. జి ప్లస్ వన్ వరకు మాత్రమే భవనాలు నిర్మించాలని పరిధి ఉన్న ఆ విషయాన్ని పట్టించుకోకుండా ఐదంతస్తుల భవనాలు నిర్మించడం ద్వారా ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. అయితే అధికారుల అలసత్వం కారణంగా కొందరు అక్రమ కట్టడాలను చేస్తున్నారని ఏమైనా ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. జిహెచ్ఎంసి లోని కొంతమంది అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్టుగా వదిలేయడం ద్వారా వారికి ముడుపులు ముట్టాయని అందుకే అలసత్వం ప్రదర్శిస్తున్నారని దీని ద్వారా కాలనీవాసులకు ప్రమాదం ఉంచి ఉందని గాజులరామారం కుత్బుల్లాపూర్ వాసులు మీడియాకు మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్థానిక అధికారులు ఈ విషయమై పట్టించుకోని విచారణ జరిపి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# శ్రీరామనవమికి భద్రాచలం వస్తున్న ముఖ్యమంత్రి

**కేంద్ర మంత్రులు...**

**భద్రాచలం అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలి**

**సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష**





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు సమస్యపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని,ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు కేంద్ర బిజెపి మంత్రులు భద్రాచలం పట్టణ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. నిరాహార దీక్షను లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణితో ఉన్నదని, గత 10 ఏండ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం నియోజకవర్గం లోని 4 మండలాలను ఆంధ్రలో కలిపి తీవ్ర అన్యాయం చేసిందని, నేడు భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేందుకు పోలవరం ఎత్తు పెంచి నిర్మాణం చేసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించడం దారుణమని అన్నారు. భద్రాచలం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రీ సర్వే చేసి నిర్దిష్ట అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో కలిపిన 5 పంచాయతీలను తెలంగాణలో కలపడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని,ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోనూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తోనూ చర్చించేందుకు సత్వరమే కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కరకట్ట ఇరువైపులా ఎత్తు పెంచి పొడిగించేందుకు ఇంజనీరింగ్ నిపుణులతో అంచనాలు వేసి కావలసిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పొడిగింపు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా భద్రాచలం పట్టణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం రాముని జపం చేస్తున్న బిజెపి ప్రభుత్వం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. భద్రాచలం రామాలయాన్ని రామాయణం సర్క్యూట్ లో చేర్చాలని, భద్రాచలం కు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, ఎస్ డి ఫిరోజ్, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, దనకొండ రాఘవయ్య, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, కాకా రమణ, పుణ్యవతి,
జి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం సమీక్ష సమావేశం





భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరఫున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాప్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

**ఆధునిక టెక్నాలజీతో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన.**

**జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన.**

**శుక్రవారం రాంపూర్ డంపింగ్ యార్డు ను పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు.

జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు జిడబ్ల్యూఎంసీ కు శుక్రవారం సందర్శించి రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద శాశ్వత ప్రతిపాదికన అనుసరించవలసిన పద్ధతులను, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సంబంధిత అధికారులు, రాంకి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతి వేడుకలు



నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 2 :
శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడలోనడుచుకోవాలని కల్లుగీత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజగౌడ్,గౌడ సంఘం నాయకులు అన్నారు బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆయన వర్ధంతి కార్యక్రమం లో చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళాలు అర్పించారు ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ పాపన్న గౌడ్ 12 బహుజన కులాలను కలుపుకొని నిజాం ప్రభుత్వంను ఎదిరించి గోల్కొండ కోటను పరిపాలించిన వీరుడు పాపన్న గౌడ్ అన్నారు ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు విఠల్ దాస్ గౌడ్, సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు నర్సింహ గౌడ్, నాయకులు భూమగౌడ్, శంకర్ గౌడ్ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు నరేందర్ నర్వ మాణిక్యం ముదిరాజ్, శివాజీ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొనారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

**హవేలీ ఘనపూర్ మండలం రేషన్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 02:
మెదక్ జిల్లాలో తెల్ల రేషన్ కార్డ్ గలవారికి సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం, హవేలీఘన్పూర్ మండలం లోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో లబ్ధిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు.స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు,రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల లోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు.ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు.రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిం దన్నారు.ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు,విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు.ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాహసిల్దార్ సింధూ రేణుక,సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు వేములపల్లి ఎస్ ఐ డి వెంకటేశ్వర్లు



నీలగిరి వార్త/ ఏప్రిల్ 2/ నల్గొండ జిల్లా ప్రతినిధి /శంకర్
రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం బుగ్గబావిగూడెం,శెట్టిపాలెం,వేములపల్లిలో రోడ్డు భద్రత కమిటీతో బ్లాక్ స్పాట్లను గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలుహెచ్చెక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు.బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రజలు ప్రమాదాలను బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు.ఎస్ఐ వెంట హెూంగార్డు ప్రకాష్,హెూంగార్డు వెంకట్, కమిటీ సభ్యులు తోట మహేష్, పుట్టల అనిల్ , నాతాల నాగిరెడ్డి, ముదిరెడ్డి సరిత, రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కంటే ప్రభుత్వం సమాన భూ పంపిణీ చేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్వాగతిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి భూమిని సమానంగా పంపిణీ చేసినప్పుడే ప్రజలందరి ఆకలి తీరుతుంది అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవం ఏర్పడుతుంది అని అన్నారు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఆర్టికల్ 21 ప్రకారం మనిషికి జీవించే హక్కు ముఖ్యమని భావించి జీవించడానికి అవసరమైన పోషకాహారాన్ని ప్రభుత్వాలు ప్రజలకు అందించలేకపోతున్నాయి .మన రాష్ట్రంలో నిరుపేద నిత్య శ్రామిక ప్రజలు ప్రతిరోజు కూలీ పని చేస్తే గాని పూట గడవని కుటుంబాల ప్రజలు పోషకాహార లోపంతో రక్తహీనతతో అనారోగ్యం పాలవుతూ వారి శరీరాలు ఎముకల గూడుల మారిపోతున్నాయి దీనికి కారణం ప్రభుత్వాల వివక్షపూరితమైన నిర్లక్ష్య వైఖరి మార్కెట్లో నిత్యవసర వంట సరుకుల ధరలు పెరిగిపోతుంటే నిరుపేద ప్రజలకు వాటిని కొనే ఆర్థిక స్తోమత ఉండడం లేదు.ప్రతి రేషన్ కార్డు దారునికి బియ్యంతో పాటుగా పప్పు ధాన్యాలు గోధుమలు వంటనూనె గృహ అవసరాలకు ఉపయోగపడే సరుకులను మరియు న్యూట్రిషన్ ఫుడ్ ను ప్రభుత్వాలు సబ్సిడీతో పంపిణీ చేయడంలో విఫలం చెందాయి అని విమర్శించారు . పేద ప్రజలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను సైతం ప్రభుత్వాలు బలవంతంగా లాక్కొని కార్పోరేట్ వ్యవస్థకు కట్టబెడుతున్నాయి మాభూమి మా చేతుల్లో ఉన్నప్పుడు శ్రామిక వర్గాల ఉత్పత్తి కులాల సాగు బడిలో ఆహార ఉత్పత్తి జరిగి ప్రజల ఆకలి తీరుతుంది ప్రతి ఒక్కరు పోషకాహారంతో ఆరోగ్యంగా ఉండగలుగుతారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కంటే ప్రభుత్వం సమాన భూ పంపిణీ చేయడం ద్వారా పేద ప్రజలకు సబ్బండ వర్గాలకు అభివృద్ధి చేకూరుతుంది ఆత్మగౌరవం ఏర్పడు తుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# రేషన్ కార్డున్న ప్రతిఒక్కరికి సన్నబియ్యం అందజేత

**పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది, నియోజకవర్గంలో నేటికీ వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి**

**మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఏప్రిల్ 02:
మెదక్ నియోజకవర్గంలో రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ అన్నారు.బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ సమీపం లోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జాయింట్ కలెక్టర్ నగేశ్,ఆర్డీఓ రమాదేవి,మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు,ఆర్.ఐ.లక్ష్మణ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి అని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి 24 లక్షల టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు.వాటిని మిల్లింగ్ చేయించి,వచ్చిన బియ్యాన్ని రేషన్ లబ్ధి దారులకు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా సంవత్సర కాలంలోనే మెదక్ నియోజక వర్గంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్,తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్,తాజా మాజీ కౌన్సిలర్ లు దాయర రాజలింగం, లక్ష్మినారాయణ గౌడ్,దొంతి లక్ష్మి ముత్యం గౌడ్,గోదల సాయి, దుర్గప్రసాద్,సమీ,బొద్దుల క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లల్లూ,గూడూరి శంకర్, దేవులా,గాడి రమేశ్, నాగరాజు,బట్టి సాయి, అశోక్, ఎం.డి.సూపి,ముజాంబిల్, మైసన్, అబ్బు,సాదిక్,కొండ శ్రీను,ప్రవీణ్,సుభాష్ చంద్రబోస్,చింతల శ్రీనివాస్, శివరామక్రిష్ణ,గంట రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై గ్రామస్థుల నిరసన





బిక్కనూర్ (రాజంపేట) ఏప్రిల్ 02 (నీలగిరి వార్త)
ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురయ్యాయని ఆరోపిస్తూ స్థానిక గ్రామస్థులు బుధవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనకారులు తెలిపిన వివరాల ప్రకారం, గత ప్రభుత్వం అండతో కొందరు వ్యక్తులు ఈ భూములను కబ్జా చేశారని, శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి మరియు రాజేశ్వర గుడికి చెందిన భూములు కూడా ఆక్రమించబడ్డాయని పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు ఈ సంఘటన అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ భూములు మా గ్రామ సంపద, వీటిని కాపాడుకోవడం మా బాధ్యత, అని గ్రామస్థులు తెలిపారు. అక్రమ ఆక్రమణలు జరిగినా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. న్యాయం జరిగే వరకు మా నిరాహార దీక్ష కొనసాగుతుంది," అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థుల పాల్గొనడం ఈ ఆందోళనలో కులాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. రాజంపేట ప్రధాన చౌరస్తాలో జరిగిన ఈ నిరసన దీక్ష సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచడంతో సమస్య మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. స్థానికంగా ఈ సమస్య గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉన్నప్పటికీ, అధికారుల నుంచి ఎటువంటి స్పష్టమైన చర్యలు లేకపోవడంతో గ్రామస్థులు నిరసన బాట పట్టారు. తక్షణ చర్యల కోసం డిమాండ్ క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలి. హామీలతో సరిపెట్టే రోజులు పోయాయి," అని ఆందోళనకారులు హెచ్చరించారు. ఈ సంఘటనతో రాజంపేటలో ఉద్రిక్తత నెలకొన్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.
అధికారులకు విజ్ఞప్తి గ్రామస్థులు ఈ ఆక్రమణలపై విచారణ జరిపి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. "అధికారులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకుని, పారదర్శకంగా వ్యవహరించాలని ప్రజలు ఆశిస్తున్నారు," అని గ్రామస్థులు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం అధికారిక ప్రకటన కోసం ఎదురుచూడాల్సి ఉంది.

# మండలంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి
ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన ధీరోదాత్తుడు బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని తెగువను గుర్తు చేసుకుని అట్టి బహుజన నాయకుడిని మనమంతా స్మరిం చుకోవాలని వారి స్ఫూర్తిని తెలంగాణ సమాజానికి అందించలని రేపటి తరాలకు స్ఫూర్తిగా నిలవాలనీ ఈ సందర్భంగా మాట్లాడారు . ఈ కార్యక్రమంలో విచ్చేసినటువంటి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎర్రగోళ్ల శ్రీనివాస్ యాదవ్ సీనియర్ నాయకులు జనగాం కిష్టయ్య ఆడెపు శ్రీ వర్ధన్ చిదురాల వెంకటేష్ పెరుగు మధు వంగ రమేష్ రమణాచారి తోట మల్లయ్య అల్లి కుమార్ అంబీరు శ్రీనివాస్ మంతుర్తి తిరుపతి బొక్కలపాటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 4 న మెదక్ విద్యుత్ శాఖ సర్కిల్ ఆఫీసులో గ్రీవెన్స్ డే

**జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ శంకర్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 02:
విద్యుత్ శాఖ వినియోగ దారుల సమస్యలపై మెదక్ పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 4 న సి.జి. ఆర్.ఎఫ్. (కస్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఫోరమ్ ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్టు మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ ఏ. శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు,కరెంటు బిల్లు రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు.ఈ నెల 4 న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు చెప్పారు.మెదక్ డివిజన్, తూప్రాన్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రోడ్డుపై న్యూసెన్స్ సృష్టించిన యువకులపై న్యూసెన్స్ కేసు:

**ఎస్సై బుజ్జ మహేష్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రధాన రోడ్డుపై మంగళవారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు జరుపుకుంటూ. రోడ్డు పై బైక్ పెట్టి బైక్ పై కేక్ ఉంచి న్యూసెన్స్ సృష్టించిన యువకులను రాత్రి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ. బొజ్జ మహేష్ తెలిపారు. వారి వద్ద బీరు సీసాలు లభ్యం కావడంతో న్యూసెన్స్ కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ఉదయం యువకుల తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా రోడ్లపై పుట్టిన రోజు వేడుకల పేరుతో న్యూసెన్స్ చెస్తే చర్యలు తప్పవున్నారు.

# కలకోవ గ్రామంలో నిర్వహించిన పోలీసు ప్రజాభరోసా కార్యక్రమం

**కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి నర్సింహా ఐ.పీ.ఎస్.**

**- తప్పు చేసిన వ్యక్తిని పరివర్తన గల వ్యక్తిగా మార్చాలి.**

**- తప్పుడు నడవడిక కలిగిన వారిలో మార్పు రావాలి**

**- గ్రామ చరిత్ర ను పోలీసు స్టేషన్ లో రికార్డులో నమోదు చేయబడి ఉంటుంది.**

**- పౌరులు చట్టాలకు లోబడి నడుచుకోవాలి.**

**- క్షణిక అవేశం, సంతోషం కోసం నేరాలకు పాల్పడి జీవితం జైలుపాలు చేసుకోవద్దు.**

**- పోలీసు మీ రక్షణ, భద్రత కోసం ఉన్నారు.**

**నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:పోలీసు ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా ఈరోజు కలకోవ గ్రామం నందు నిర్వహించిన అవగాహన సదస్సును జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ప్రారంభించి మాట్లాడారు. మొదట గ్రామం నుండి కార్యక్రమాన్ని ప్రంభించాను, నేను రైతు కూలి కుటుంభం ను ది వచ్చాను, గ్రామీణ జీవితం, ఇక్కడ ఆప్యాయతలు తెలిసిన వ్యక్తిని అన్నారు. అందరూ కలిసి మెలిసి ఉండాలి. గొడవలు పెట్టుకోవద్దు అన్నారు. పోలీసులు ప్రజల యొక్క భద్రత రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తున్నారు అని పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. గ్రామానికి మంచి పేరు తేవడానికి ప్రతి ఒక్కరూ మంచి నడవడిక కలిగి ఉండాలి అన్నారు. ప్రతి గ్రామం యొక్క చరిత్ర పోలీసు రికార్డ్స్ నందు నమోదు చేయబడి ఉంటుందని, గ్రామం గురించి చెడుగా ఏదైనా సంఘటనలు పోలీస్ స్టేషన్ నందు నమోదయ ఉంటే గ్రామం సమస్యత్మక గ్రామంగా ఉంటుందని, గ్రామం అభివృద్ధి చెందడంలో వెనుక పడుతుందని తెలిపారు. క్షణికావేశంతోనో లేదా విభేదాలతోనూ నేరాలకు పాల్పడిన దాడులు చేసిన, ఇతరులను ఇబ్బందులకు గురిచేసిన, మహిళల పట్ల దాడులకు పాల్పడిన కేసులు నమోదు చేయబడి జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి కొత్తవారు ఎవరైనా వ్యక్తిగత వివరాలు అడిగితే తెలపవద్దు అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో వేగంగా వాహనాలు నడపవద్దు. మహిళలను, పెద్దలను గౌరవించాలి అన్నారు. గ్రామ రక్షణ నేత్రాలుగా సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. పిల్లలను బాగా చదివించాలి, యువత కష్టపడి చేదివి ఉన్నత స్థాయికి ఎదగాలని. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, వ్యవనాల వల్ల భవిష్యత్తు కోల్పోతారు అన్నారు. అలవాటుగా సమస్యలు సృష్టిస్తే, ఇబ్బంది కలిగించే చెడు నడవిడిక కలీగ్8న వారిని మార్చడానికి నిరంతర నిఘా ఉంచుతూ బైండోవర్ చేయడం, షీట్స్ నమోదు చేయడం చేస్తాము. గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలి అన్నారు.గ్రామంలో ఉన్న ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులు కుంభజడ వీరస్వామి, జూకూరి గురవయ్య గార్లలను, గ్రూప్ 2 నందు మంచి ర్యాంక్ సాధించిన లక్ష్మణ్ అనే యువకున్ని ఎస్పి గారు సన్మానించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి కలకోవా గ్రామం నుండి శ్రీకారం చుట్టిన ఎస్పి గారిని గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీసు కళా బృందం వారు సామాజిక అంశాలపై పాటలతో అవగాహన కల్పించారు. సిఐ రామకృష్ణారెడ్డి, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్,ఏ.ఎస్.ఐ శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, గ్రామ పెద్దలు బుర్రిశ్రీరాములు, మండల వెంకటాద్రి, కొంపెల్లి వీరబాబు, గన్న నరసింహారావు, వెంకన్న, శ్రీను, శంకర్, పాతకోట్ల నాగరాజు, మహిళలు, యువత గ్రామపంచాయతీ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంట నగరాల వాసులకు వచ్చే నెలలో సన్నబియ్యం పంపిణీ



కూకట్ పల్లి ఏప్రిల్ 2

జంట నగర వాసులకు సన్న బియ్యం అన్నం తినే భాగ్యం వచ్చే నెలలో కలగనుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిటీలో సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు. ఏప్రిల్ 29 వరకు ఎన్నికల నిబంధనలు అమలులో ఉంటాయి కావున నగరంలోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో 653 రేషన్ షాపులు ఉన్నాయి వీటన్నిటిలోనూ మే నెలలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది నగరంలో జీవించే ప్రజలకు ఈ విషయమై స్పష్టత లేకపోవడంతో రేషన్ షాపులకు క్యూలు కట్టారు. అక్కడ సన్న బియ్యం లభించకపోవడంతో వాళ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు స్పష్టత ఇవ్వడంలో విఫలమయ్య రనేది స్పష్టమవుతుంది. నగరంలోని 653 రేషన్ షాపుల్లో ఇదే తతంగం కొనసాగుతుంది. వచ్చే నెల నుండి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# పి ఏ సి చైర్మన్ గాంధీ చేతుల మీదుగా సన్న బియ్యం పథకం ప్రారంభం

శేరిలింగంపల్లి. నీలగిరివార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం అందజేసే కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉప్పలపాటి శ్రీకాంత్ , నార్నె శ్రీనివాసరావు , డీ ఎస్ ఓ శ్రీనివాస్ ఏ ఎస్ ఓ పుల్లయ్య, డి ఎం గోపి కృష్ణ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో ప్రతి "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని,నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఆకలితో అలంటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుంది అని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథ కాన్ని ప్రారంభించడం జరిగినది అని చైర్మన్ గాంధీ తెలియచేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉగాది పర్వదినం నుండి ప్రారంభించడం జరిగినది అని, ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టీ ఫైడ్ బియ్యం లో ఐరన్ ,విటమిన్ బీ12, ఫోలిక్ ఆసిడ్‌లు ఉన్నవి అని, ఇవి స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకుఅందరికి ఆరోగ్యపరంగా మంచి పోషకాలు లభిస్తాయి. కావున ఫోర్టీ ఫైడ్ సన్న బియ్యం అందరూ తినండి ఆరోగ్యంగా ఉండండి అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.

పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగినది అని. ఈ గడ్డ మీద నుంచి ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేసి పేదవారికి అండగా ఉండటం జరుగుతుంది అని చైర్మన్ గాంధీ తెలియచేసారు.

అర్హులైన నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందచేస్తాం అని , రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని, రేషన్ బియ్యం అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవతా దృక్పథంతో తిరిగి ఇస్తే నాలుగు పేద కుటుంబాలకు అండగా నిలిచే వారు అవుతారు అని , రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడలని, లబ్ధిదారుల పట్ల రేషన్ డీలర్లు సత్ప్రవర్తన కలిగి ఉండి వారి మనసును చురగొనాలని,ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని చైర్మన్ గాంధీ తెలియచేశారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని



ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిసహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారు అని, నియోజకవర్గ అభివృద్ధి కి 16,600 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగినది అని, మరో 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగు తుంది అని చైర్మన్ గాంధీ తెలియచేసారు. చందానగర్ ఫ్లై ఓవర్ ను త్వరలోనే ప్రారంభించుకుంటామని, శ్రీదేవి థియేటర్ రోడ్డు పనులు ప్రారంభిస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అగ్రభాగం లో నిలబెడుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిందెశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ పోస్టర్ను ఆవిష్కరించిన బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

గోకుల్ శ్రీధర్ యాదవ్ గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు.

బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు యాదవ్ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో బీపీ మండల్ ఫంక్షన్ అవార్డుల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ ఆవిష్కరణ సమావేశంలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఉమ్మడి తెలుగు రెండు రాష్ట్రాల చైర్మన్ మరియు గోకుల్ యూత్ ఫౌండర్ అధ్యక్షులు గోకుల్ నెర్స్ శ్రీధర్ యాదవ్ గోకుల్ యూత్ స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు గోకుల్ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు మరియు యాదవుల హక్కుల కోసం బీసీల హక్కుల కోసం తమ వంతు కృషి చేశారు గోకుల్ యూత్ ఇంజనీరింగ్ కంపెనీ స్థాపించి ఎంతోమంది కార్మికులకు యువతకు ఉద్యోగాలు కల్పించారు ఎంతోమంది యువతి యువకులకు నిరుపేదలకు విద్యా ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించారు గోకుల్ శ్రీధర్ యాదవ్ సంగారెడ్డి జిల్లా విద్యావంతుల వేదిక అధ్యక్షులు పాండురంగారావు యాదవ సంగం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గోకుల్ శివ కుమార్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ అశోక్ నగర్ చంద్ర యాదవ్, వెంకట్రావు యాదవ్, నందగోపాల్ యాదవ్ పాములేటి యాదవ్ అందెల కుమార్ యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ సాయి యాదవ్ బాలరాజ్ యాదవ్ ఇస్నాపూర్ యాదవ సంఘం అధ్యక్షులు బాలు యాదవ్ ఇస్నాపూర్ యాదవ్ సంఘం వీర్ల కోటేశ్వర్ రావు యాదవ్ ఇస్నాపూర్ యాదవ సంఘం కృష్ణ యాదవ్ అశోక్ నగర్ వెంకట్ రాజు యాదవ్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని బిందెశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భం పురస్కరించుకొని ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీలందరూ బీపీ మండల్ అవార్డ్స్ ఫంక్షన్ సమావేశం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉదయం 9 గంటల కు తేదీ 13 ఏప్రిల్ 2025హాజరై విజయం వంతం చేయాలని ప్రతి ఒక్కరికి కోరడం జరిగింది ముఖ్యంగా బహుజన సమాజం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యాదవ సమాజం ముదిరాజులు మున్నూరు కాపు గౌడ్స్ పద్మశాలీలు బీసీలందరూ ప్రత్యేకంగా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు బీపీ మండల్ బీసీల ఆరోగ్య దైవం మండల కమిషన్ 40 శిఫారసులు చేయడం జరిగింది.

బీసీల అభివృద్ధి గురించి రిజర్వేషన్ గురించి పేదరికం నిర్మూలన విద్య వైద్యం ఉపాధి మరియు అన్ని రంగాల్లో బీసీల అభివృద్ధి చెందాలని కోరిన మహనీయుని పేరుతో బీపీ మండల్ అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. అవార్డుల ఫంక్షన్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# కళ్లలో కన్నీళ్లే మిగిలాయ్.. ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలే: కేసీఆర్

శేరిలింగంపల్లి. మాభూమి

హైదరాబాద్: కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మంగళవారం (ఏప్రిల్ 1) ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కేసీఆర్ భేటీ అయ్యారు. ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై నేతలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం (ఏప్రిల్ 2) మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో సభ ప్రాంగణానికి భూమి పూజ చేయాలని




సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం తెలంగాణ ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారని.. ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలివస్తారని అన్నారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని నేతలను ఆదేశించారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే గాంధీని ఆహ్వానించిన కృషి నగర్ బి బ్లాక్ కమిటీ



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కృషినగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు బుధవారం రోజున తన నివాసంలో కలిసి ఆహ్వానించారు. మరియు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కూడా ఆహ్వానం అందించారు.

స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాక్షించారు. కాలనీలో మొదటి సారిగా స్వామి వారి కళ్యాణం నిర్వహింస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని,అలాగే మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ వాసులు పిలుపునిచ్చారు. ఆహ్వానించినా వారిలో బి బ్లాక్ సభ్యులు అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సిద్దన్నగారి యాదవరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్, మాల కొండయ్య, పవన్ కుమార్, సంతోష్ కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఉదయ్, హరి కృష్ణ, కిరణ్ , వికాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్2) :

హయత్ నగర్ డివిజన్లోని సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రెండవసారి సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన యాదగిరి గౌడ్ కి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సూర్య నగర్ కాలనీలో ఏళ్లు తరబడి ఉన్న ప్రధాన రోడ్డు సమస్యను ఎంపీ ఈటల రాజేందర్ సహాయ సహకారాలతో పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని వారు కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అయితగోని యాదగిరి గౌడ్ ,జనరల్ సెక్రటరీ యాదగిరి రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ దశరథ రెడ్డి, సంపత్ కుమార్, యాదిగి రాచారి,కోశాధికారి వెంకటయ్య గౌడ్, అమృత రెడ్డి ,కోటి నాయక్ ,రాజ వర్ధన్ రెడ్డి , యాదగిరి , సుధాకర్ రెడ్డి ,భూపాల్ రెడ్డి , శంకర్, రుద్ర కృష్ణ ,మల్లేష్ , వెంకటేష్ గౌడ్ ,వెంకట్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ నూతన డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిని మర్యాద పూర్వకంగా కలసిన కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి. నీలగిరివార్త

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం నందు, నూతన డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన వి.ప్రశాంతి ని, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మర్యాద పూర్వకంగా కలసి, మొక్కను బహుకరించి, అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న పదో వార్డు ఇంచార్జ్ బాచిమంచి చంద్రశేఖర్



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ :

నియోజకవర్గ కేంద్రంలోని 10వ,వార్డు 23 రేషన్ షాపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 10వ, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాచిమంచి చంద్రశేఖర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాచిమంచి చంద్రశేఖర్ మాట్లాడుతూ బడుగు,బలహీన, మధ్యతరగతి కుటుంబాలు కడుపునిండా సన్న బియ్యంతో కడుపు నింపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఈ సన్నబియ్యం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిందని అన్నారు. గత టీ ఆర్ ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని,ప్రజల శ్రేయస్సు గురించి ఆలోచించలేదని అన్నారుకాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని శ్రీకారం చుట్టిందని, ఇది నిరంతర ప్రక్రియని,రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వటానికి సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను, మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ఒక్కటొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందని చంద్రశేఖర్ అన్నారు. సన్న బియ్యం పంపిణీతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని,తమ కలలు సాకారమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిమంచి చంద్రశేఖర్,పులిచింతల సత్యనారాయణ రెడ్డి,కంచర్ల అరవింద్ రెడ్డి,తాటి శేఖర్ రెడ్డి, దేవారం సురేష్ రెడ్డి,కంచర్ల నర్సిరెడ్డి, సురేందర్ రెడ్డి, పులిచింతల వెంకట్ రెడ్డి, పచ్చిపాల లింగరాజు,కొండలు,మునావర్ రాజా,దేవరం విజయ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనులకు చోటు కల్పించాలి నర్ర బాలు



దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావాత్ బాలునాయక్ కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఏఐసీసీ అధిష్టానానికి టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర బాలు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాతీర్పులో భాగంగా గిరిజనులు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీని మద్దతు తెలిపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గిరిజనులు ఆశీర్వదించారని, రాష్ట్ర జనాభాలో దాదాపు 11% ఉన్న వారి అభ్యున్నతి కోసం కృషి చేయాలంటే గిరిజనులకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని అలాగే గిరిజన ముద్దుబిడ్డగా, పార్టీ పట్ల విధేయత విశ్వాసం అపార అనుభవం కలిగిన నేనావత్ బాలునాయక్ కి మంత్రిగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న జెడ్పిటిసిగా, మార్కెట్ చైర్మన్ గా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రెండవసారి ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కలిగిన ఎమ్మెల్యే బాలునాయక్ కి మంత్రిగా అవకాశం ఇస్తే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడతారని నియోజకవర్గంలో ప్రజలు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి ఉత్సవాలు



ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్2):

బహుజన చక్రవర్తి సాయుధ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ, వర్ధంతి సందర్భంగా సాహెబ్ నగర్ లో సాహెబ్ నగర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త రామ్ మహేశ్వర్ గౌడ్ (మహేష్ గౌడ్) ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నీళ్ల కృష్ణ గౌడ్, , నీళ్ల అశోక్ గౌడ్, కొత్త శ్రీధర్ గౌడ్, కొత్త వికాస్ గౌడ్, పున్నయ్య గౌడ్, నాగరాజు గౌడ్, పరమేశ్వర్ గౌడ్, రవీందర్ గౌడ్, పి కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం



**బిక్కనూర్ (మాచారెడ్డి) ఏప్రిల్ 02 (నీలగిరి వార్త)**
తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని బుధవారం గజ్జనాయక్ తండా గ్రామం లో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణి చేసిన మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్, మాచారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావుల ప్రభాకర్, మండల మైనార్టీ అధ్యక్షులు అస్లాం,గజ్జనాయక్ తండా గ్రామ అధ్యక్షుడు భూక్య, బన్సీలాల్ నాయక్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ , నునావత్ గణేష్ నాయక్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పూల రాజు, గ్రామ యూత్ ప్రెసిడెంట్ గుడ్ల నరేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ భూక్య సీతారాం రాథోడ్, గ్రామ సీనియర్ నాయకులు రాములు నాయక్,శంకర్ నాయక్, గణేష్, తోకల భాస్కర్, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్



**బిక్కనూర్ (బీబీపేట్) ఏప్రిల్ 02 (నీలగిరి వార్త)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రూపొందించిన ప్రతిష్టాత్మక రాజీవ్ యువ వికాసం పథకానికి భారీ స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపొందించిన ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రూ. 3 లక్షల వరకు రుణాలు మంజూరు చేయనుందని, ఇందులో 60% నుంచి 80% వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. దాదాపు 5 లక్షల మందికి రూ. 6,000 కోట్ల మేర రుణాలను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. సన్న బియ్యం పంపిణీ – విప్లవాత్మక మార్పు దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాగరాజ్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం, ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుగా పేర్కొన్నారు. ఈ చర్య 85% మంది పేదలకు లబ్ధి చేకూరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉంది నిరుద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రాజీవ్ యువ వికాసం, పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము," అని నాగరాజ్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రచారం చేసి, మరింత మందికి లబ్ధి చేకూర్చేలా చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



ఈనెల 6 మరియు 7వ తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాల వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు కలిసి స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవమునకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను దేవదాయ శాఖ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారుల సహకారముతో స్వామివారి కల్యాణ మహోత్సవం పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కమిషనర్ కు వివరించారు.

# డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన వరంగల్ బి జే పీ సీనియర్ నాయకులు జాతీయ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా డబ్ల్యూ జే ఐ రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన వరంగల్ బి జే పీ సీనియర్ నాయకులు జాతీయ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సం వత్సర ఉగాది పంచాంగం /దైనందినిని బుధవారం వరంగల్ బి జే పీ సీనియర్ నాయకులు జాతీయ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆవిష్కరించి అభినందించారు ఓ సిటీ లోని తన నివాసంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాత్రికేయులకు,తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. డబ్ల్యూ జే ఐ కృషిని అభినందించారు.డబ్ల్యూ జే ఐ చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.పాత్రికేయులకు, పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఎన్. ఎస్. రావు,వరంగల్ జిల్లా కన్వీనర్ పులిశరత్ కుమార్,యంసాని శ్రీనివాస్,యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,భూక్యా సిద్దు నాయక్,ప్రదీప్ నాయక్,బీ జే పీ నాయకులు రాజేశ్వర్ రావు,పీ ఆర్ ఓ వినయ్ పటేల్,పీ ఏ సంపత్ రాజందర్,బీ సతీష్ గౌడ్,ఏ రాధా కృష్ణ,చింత పట్ల సాయి కుమార్,గోపాల్ రావు,శోభారాణి రమేష్ కాందాల,రాడా పాక ప్రదీప్,షణ్ముఖ చారీ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం పోలీస్ స్టేషన్లను సందర్శించిన డిసిపి





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 2:**
పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ రామగుండం సర్కిల్ అంతర్గాం పోలీస్ స్టేషన్ సందర్శించారు. డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా అంతర్గాం పోలీస్ స్టేషన్ ని సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును,లాక్ అప్ ను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డీసీపీ, సబ్ ఇన్స్పెక్టర్ వెంకట్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్.ఐ ని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు.

# ఫాజుల్ నగర్‌లో చిన్నారి మృతదేహానికి పోస్టుమార్టం

**పది రోజుల క్రితం మగ శిశువు మృతి..**
**కరీంనగర్ లోని రెండు ప్రైవేటు ఆసుపత్రుల పై ఫిర్యాదు**
**రూరల్ మండల మెజిస్ట్రేట్ సమక్షంలో చిన్నారి మృతదేహం వెలికితీసి పోస్టుమార్టం**





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గండి రాజశేఖర్ గీతాంజలి దంపతులకు గత నెల 18న కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మగ బిడ్డ జన్మించారు. అయితే పుట్టిన తర్వాత శిశువు ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో వెంటనే మరో ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కూడా చిన్నారి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించిన తర్వాత గంటల వ్యవధిలో చిన్నారి మృతి చెందాడని దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తమ చిన్నారి మృతికి కరీంనగర్‌లోని రెండు ప్రైవేటు ఆసుపత్రులే కారణమంటూ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే బాధితుల ఫిర్యాదు మేరకు ఈరోజు బుధవారం కరీంనగర్‌లోని రెండవ పట్టణ ఎస్సైలు చంద్రశేఖర్ దీపక్ కుమార్ చిన్నారిని పూడ్చిపెట్టిన ఫాజుల్ నగర్ గ్రామానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. ఖననం చేసిన చిన్నారి మృతదేహాన్ని వేములవాడ రూరల్ మండల మెజిస్ట్రేట్ అబు బాకర్ సమక్షంలో బయటకు తీసి చిన్నారి మృతదేహానికి ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రణతి రెడ్డి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# జిల్లాలో కొనసాగుతున్న సన్న బియ్యం పంపిణీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం రెండో రోజు జిల్లాలో ముమ్మరంగా కొనసాగింది.వరంగల్ జిల్లా సంగెం మండలం గవీచర్ల, మొండ్రాయి గ్రామాల్లోని చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవురి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లాలోని వర్ధన్నపేట మండల కేంద్రంలోని 3 చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అదేవిధంగానర్సంపేట ఆర్డీఓ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, అధికారులు చెన్నరావుపేట మండలంలోని లింగపురం గ్రామంలో,ఖానాపూర్ మండలంలోని రంగంపేట గ్రామంలోని చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుండగా కార్డుదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి తీసుకెళ్తున్నారు. జిల్లాలోని 13 మండలాలలో 509 రేషన్ దుకాణాలకు గాను నేటివరకు 129 దుకాణాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించుకొని సుమారు 10 వేల 357 లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో నర్సంపేట, వరంగల్ ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం




**ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యులు యశస్విని రెడ్డి**

**తొర్రూర్ నీలగిరి వార్త.**
రాయపర్తి మండలంలోని కొలనపల్లి గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రను ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.పర్యావరణ పరిరక్షణ భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే , విద్యార్థులకు పచ్చదనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ సమతుల్యత నీటి సంరక్షణ మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఎంతో కీలకమని, మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యత సాధించవచ్చని వివరించారు. పరిశుభ్రత ఆరోగ్యం: పాఠశాల పరిసరాలను హరితమయంగా మార్చడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు..
**నీటి సంరక్షణ ప్రాధాన్యత:** భూసారం పెంపొందించి వ్యవసాయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వాటర్ షెడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ప్రజల భాగస్వామ్యం: ప్రతి గ్రామంలో ప్రజల సహకారంతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.
చెట్ల పెంపకం: మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.
1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలు %-% రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల పంపిణీ.
రాయపర్తి మండలంలోని మహిళలకు ఆర్థిక సహాయంగా 1079 మంది లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలను రూ. 2 కోట్లు 9 లక్షల 27 వేల చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాల (%ాం+౦%) అభివృద్ధికి మద్దతు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు వడ్డీలేని రుణాలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.
ఆర్థిక స్వావలంబన: స్వయం సహాయ సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వ్యాపార, ఉపాధి అవకాశాలు: లబ్ధిదారులు ఈ నిధులను వ్యాపారం లేదా ఇతర స్వయం ఉపాధి అవకాశాల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సహకారం ప్రోత్సాహం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి మహిళలకు అవగాహన పెంచడం, వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని సూచించారు..
ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్య దేవి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా భూగర్భ జలాల అధికారి అశోక్, అధికారి సంగీత లక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, యువ నాయకులు, పాల్గొని, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అధికారులు బృందం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజేశ్వర స్వామి నీ కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కు చెందిన అధికార బృందం తెలంగాణ రాష్ట్రం లోని గ్రామీణ స్వచ్ఛభారత్ మిషన్ ను పరిశీలించుట కొరకు జిల్లా కు విచ్చేసి రాజన్న ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, కోడె మొక్కు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు శ్రీ చంద్రగిరి శరత్ కుమార్ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చారు.వీరి వెంట ఆలయ పర్యవేక్షకులు వరి నర్సయ్య ఇన్స్పెక్టర్ నరేందర్ మరియు ఇతర అధికారులు ఉన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిది**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లెలో అనారోగ్యంతో మరణించిన చింతల్ తాడెం లావణ్య భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ సతీష్ రెడ్డి నర్సయ్య పర్శరాములు కరుణాకర్ మహేందర్ తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు వికాస సమితి మండలం నెంబర్ గా పూనెం సుమంత్



**కారేపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
కారేపల్లి మండలం గేటు రేలకాయలపల్లి గ్రామానికి చెందిన పూనెం సుమంత్ సమాచార హక్కు వికాస సమితి కారేపల్లి మండల నెంబర్ గా నియమిస్తూ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యర్రమూద కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నెంబర్‌గా నియమితులైన పూనెం సుమంత్ మాట్లాడుతూ ఎక్కడ అవి నీతి అక్రమాలు జరిగిన సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకోవాలని సుమంత్ కోరారు తనను నెంబర్ గా నియమించిన ప్రతి ఒక్కరికి సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకు కొనసాగాలి

## అడిషనల్ కలెక్టర్ వరంగల్.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**
బుధవారము రోజున తెలంగాణ బహుజన పోరట యోదుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమము స్థానిక కలెక్టర్ రేట్ కార్యాలయం, వరంగల్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యములో అధికారికముగా నిర్వహించబడినది. కార్యక్రమం లో పాల్గొన్న అతిథులు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమానికి జి. సంధ్య రాణి అడిషనల్ కలెక్టర్ వరంగల్ ముఖ్య అతిదిగా పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జీవితము అందరికి ఆదర్శ ప్రాయమని పోరాడితే జయము సాదించ వచ్చునని పాపన్న గౌడ్ జీవిత చరిత్ర చక్కటి ఉదాహరణ ఇలాంటి మహనీయుల చరిత్ర అందరికి తెలియాల్సిన అవసరము ఉందని ఆమె పేర్కొన్నారు. కార్యాక్రమం లో పాల్గొన్న వివిద గౌడ సంఘనాయకులు వరంగల్ జిల్లా కేంద్రంలో శ్రీ సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ కోరినారు.ఈ కార్యక్రమములో విజయలక్ష్మి %ణ.=.ా% ఎ ప. పుష్ప లత %ణదీజణా% జిల్లా అధికారులు గౌడ సంఘ నాయకులు అనంతుల రమేష్, గట్టు రమేష్,జి. శ్రీనివాస్ , కే. శ్రీనివాసు, మరియు వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదతరులు పాల్గొని పాపన్న గౌడ్ కి నివాళులు అర్పించినారు.